7వ పాఠం

ఆగష్టు 8-14

# ప్రేమ యొక్క చిత్రము

## సబ్బాతు మధ్యాహ్నము

ఆగష్టు 8

**ఈ వారమునకు చదువ వలసిన వచనములు : 1కొరింథి 13; మత్తయి 24:12; గలతి 5:22,23; 1తిమోతి 1:14; 1యోహాను 4:8.**

**కంఠతవచనం : "కాగా విశ్వాసము, నిరీక్షణ, ప్రేమ యీ మూడును నిలుచును. వీటిలో శ్రేష్ఠమైనది ప్రేమయే" (1కొరింథి 13:13).**

ప్రేమ సమస్తమును జయించగలదు. అందువలననే దానిని గూర్చి పౌలు ఎన్నో విషయాలను తెలియపరిచెను. ప్రేమ యొక్క భావమును వ్యక్తపరచుటకు నూతన నిబంధనలో "అగాపె" అనే ఒక సామాన్యమైన కుటుంబ గ్రీకు పదమును ఉపయోగించారు. పౌలు వ్రాసిన తన పత్రికలలో ఈ పదమును 135 సార్లు కన్నా ఎక్కువగా వాడెను. ఈ సంఖ్య నూతన నిబంధనలో ఉపయోగించిన మొత్తం సంఖ్యలో సగం కన్నా ఎక్కువసార్లు ఉంటుంది. పౌలు కొరింథీయులకు వ్రాసిన పత్రికలలోని ప్రధానాంశమును గూర్చి ఇది మనకు తెలియజేయుచున్నది.

ప్రేమను గూర్చి చాలా ప్రశంసాయోగ్యమైన వాక్యములు నూతన నిబంధన గ్రంథములో లిఖించబడెను. రోమా 8:35-39; 1కొరింథి 2:9; 1కొరింథి 8:3; గలతి 2:20; కొలస్స 1:13; 1థెస్సలో 3:12 మరియు ఇంకను అనేకములున్నాయి. అయినప్పటికి 1కొరింథి 13తో పోల్చదగినవి కావు.

గతవారం పాఠములో ప్రేమ లేని యెడల అన్ని విషయాలు చివరికి ఆత్మవరములు సహా విలువలేనివే అని చదువుకొనియున్నాము. ఈ వారం మనము 1కొరింథి 13లోనికి చాలా లోతుగా చూచి దానిలో ఉన్న అపురూపమైన ప్రేమ యొక్క చిత్రమును కనుగొనబోవుచున్నాము.

మనము చూడబోయే విషయము ద్వారా ప్రేమ అనునది కేవలం ఒక భావావేశము లేక ఒక వైఖరి కాదు గాని జీవితములో ప్రేమను క్రియల రూపములోను మరియు మాటలలోను వ్యక్తపరచవలసియున్నది. లేనియెడల అది ఒక శూన్యముతో సమానము.

యదార్ధముగా ప్రేమ అంటే ఏమిటో అది ఏమి చేస్తుందో అనే విషయాలు యేసు యొక్క జీవితములో బహిరంగ పరచబడెను.

–ఆగష్టు 15, సబ్బాతు దినమున ఈ వారమునకు సిద్దము చేసిన సబ్బాతు బడి పాఠములను చదువుటకు సిద్దపడుడి.

ఆదివారం ఆగష్టు 9

## ప్రేమ యొక్క ఆవశ్యకత

గత వారం 1కొరింథి 13లో ప్రేమ అనే ప్రధాన అంశమును గూర్చి కొన్ని ప్రాథమిక విషయాలను గూర్చి చదువుకున్నాము. ఇప్పుడు పౌలు యొక్క మాటలలో ఉన్న గూఢార్థమును మనము తెలుసుకొనబోవుచున్నాము.

**1కొరింథి 13 చదువుడి. ప్రేమను గూర్చి మనకు ఆయన ఏమి చెప్పుచున్నాడో సంగ్రహముగా గ్రహించండి.**

భాషలలో మాట్లాడుట (1కొరింథి 13:1 ప్రవచించుట, అర్థము చేసుకొనుట, జ్ఞానము, విశ్వాసము (1కొరింథి 13:2) మరియు కనికరము (1కొరింథి 13:3) వంటి వన్ని నిరూపయోగమైనవి అని పౌలు చెప్పుట లేదు గాని, అవన్నియు ప్రేమ ద్వారా ఆచరణలో కదలించబడని యెడల అప్పుడవన్నియు నిరుపయోగముగానే నిలిచిపోతాయి.

"నాకు తుప్ప పండ్లంటే ఎంతో ప్రేమ లేక ఇష్టం లేక నేను నా స్నేహితుని ప్రేమిస్తున్నా లేక నేను నా భార్య లేక భర్తను మరియు నా పిల్లలను ప్రేమిస్తున్నా అని చెప్పే ప్రేమను గూర్చి కాదు పౌలు మాట్లాడుచున్నది. లేక సినిమాలలో చూపించే ప్రేమ వంటి ప్రేమను గూర్చి కాదు ఆయన మాట్లాడుచున్నది. లేక మోసపూరిత ప్రేమను గూర్చి కాదు ఆయన మాట్లాడుచున్నది. అయితే వివాహ సందర్భాలలో ఈ వాక్యములను ఉపయోగించినను అది శృంగార సంబంధమైన ప్రేమను గూర్చి కాదు అక్కడ మాట్లాడేది.

ఈ ప్రేమను వాత్సల్యతకు లేక ఉదారతకు లేక సుగుణమునకు లేక దయకు సమానమైనదిగా చూడకూడదు. అయినప్పటికి ఇవన్ని కొద్దో గొప్పో ప్రేమకు సంబంధమున్నవే. అందులో సందేహము లేదు. అయితే పౌలు మాట్లాడుచున్న ఈ ప్రేమ ఆత్మ ద్వారా ఒక ప్రత్యేక కృపను ప్రసాదించే ప్రేమయైయున్నది. నిజానికి 1కొరింథి 13లో పేర్కొనబడిన ప్రేమ ఆత్మ అనుగ్రహించు ప్రేరణ ద్వారా కలుగుట వలన అట్టి ప్రేమ మనలను అనురాగము, దయ, సుగుణం మరియు కనికరం చూపించే విధముగా ప్రవర్తించునట్లు మనలను నడిపించును. క్రీస్తు యెడల మరియు మన పొరుగు వారి యెడల సంపూర్ణమైన సమర్పణతో మన క్రియలు, మన భావములు మరియు తలంపులు ఉండాలి.

**మత్తయి 24:12 చదువుడి. ఇక్కడ మనకు యేసు ఇచ్చుచున్న హెచ్చరిక ఏమిటి?**

అందుచేతనే "అగాపె" ప్రేమ అనివార్యం మరియు అవసరమైయున్నది. క్రీస్తు యొక్క శక్తిలో మన గృహాలలో, సంఘాలలో మరియు మన చుట్టు ప్రక్కలలో నిరుత్సాహ స్థితిలోనికి ప్రేమను దిగజారిపోనివ్వకూడదు. మన కొరకు సిలువ మీద మరణిస్తున్న క్రీస్తు మనకు మాదిరియైయుండెను. ఆయన చూపినటువంటి శక్తివంతమైన ప్రేమను మించిన ప్రేమ ఇంకొకటి ఉంటుందా? అవును క్రీస్తు చూపించిన ప్రేమకు సమానమైన ప్రేమను మరెవ్వరూ చూపలేదు. లేక మరెవ్వరూ చూడలేరు. అట్టి గొప్ప ప్రేమను దేవుని కృపను బట్టి మన జీవితములలో చూపగలుగుటకు ప్రయాసపడుదుము గాక.

**అన్నిటికన్నా మిన్నగా క్రీస్తు చూపినటువంటి ప్రేమ వారికి అవసరమని ఇతరులపై ఒక శక్తివంతమైన అభిప్రాయమును కలుగజేసి యుండగా, అటువంటి విధముగా మనము <u>చేయుటకు ఏమి చేయవలెను?</u>**

సోమవారం ఆగష్టు 10

## ప్రేమ ఏమి చేస్తుంది?

1 కొరింథి 13వ అధ్యాయమునకు వచనములు 4-7 గుండెకాయ వలెనె ఉన్నవి. ఇక్కడ పౌలు ప్రేమ యొక్క లక్షణములను వివరించుట కొరకు తన దృష్టిని పెట్టెను. ప్రేమ ఏమైయున్నదనే విషయాన్ని లేక ప్రేమ ఏమి చేస్తుంది? ఏమి చేయదు అని ఆయన చర్చించుచుండెను. మనలను ప్రేమకు ప్రతిరూపముగా చిత్రీకరించుట ద్వారా ఒక మనుష్యుడు ఆత్మ నడిపించే ప్రేమతో నింపబడిన యెడల అతడు లేక ఆమె యొక్క నడవడి ఏ రీతిగా ఉంటుందో క్షణిక దృష్టి ద్వారా అర్ధము చేసుకొనగలుగుదుము. పౌలు ప్రేమను గూర్చి చిత్రీకరించేటపుడు ఆయన కొన్ని వరుస క్రియా పదములను ఉపయోగించెను. ఆయన దృష్టిలో ప్రేమ అంటే భావములు లేక ఆవేశములు కాదు గాని, అది ఎక్కువగా క్రియా రూపములో వ్యక్తపర్చేదని చెప్పెను. అదే నిజమైతే ప్రేమ ఏమి చేస్తుంది?

**1. ఓర్పు లేక సహనమును చూపిస్తుంది :** (మక్రోథిమియో) అనగా పరిస్థితులు ఆందోళనకరముగా ఉన్న ఓర్పు కలిగి ప్రవర్తించుట, సహనమును ప్రదర్శించే ప్రేమ ఒకనినొకడు సహించుకొనే విధముగా ప్రవర్తిస్తుంది (ఎఫెసి 4:2).

**2. దయను చూపిస్తుంది : (క్రిష్టియోథిమియో)** అనగా దయను చూపించుట అనే లక్షణం కేవలం నూతన నిబంధనలోనే సంభవించినట్లు కనిపిస్తుంది. బైబిలులో వేరేచోట్ల క్రిష్టియోథిమియో – దయను చూపుట అనే మూలము ద్వారా కొంచెము వేరుగా చూపబడెను. గ్రీకు భాషలోని పాతనిబంధన గ్రంథమైన "సెప్టజ్యుఎంట్"లో పైన పేర్కొనిన మూలముల నుండి వచ్చిన మాటలనే ఉపయోగించబడెను. ముఖ్యముగా దేవుని యొక్క దయను ఆయన చూపించే కృపతో కలిపి కీర్తన గ్రంథములో తరచుగా ఆ మాటలు వాడబడెను (కీర్తన 145:9). ప్రేమ దయను చూపిస్తుందని చెప్పుట వలన, దేవుడు మన యెడల చూపిస్తున్న దయ మరియు కృపలను అనుసరించి మనము ఇతరుల యెడల చూపించాలనే భావము అందులో ఉన్నది.

**3. సత్యమునందు ఆనందించుము :** (సిన్‌చైరో) అనగా వేరొక మనిషితో కలిసి సంతోషమును పంచుకొనే సామర్ధ్యమును అనుభవపూర్వకముగా సూచిస్తుంది. (లూకా 1:58; లూకా 15:6,9; 1కొరింథి 12:26; ఫిలిప్పి 2:17,18).

**4. సమస్తమును భరించును :** (స్టిగో) అనగా 'కప్పి పుచ్చుట' లేక ఏదైనా ఒక విషయాన్ని నమ్మకముగా సంరక్షణతో పాటు దాచియుంచుట లేక సహించుట, భరించుట అనే భావము 1కొరింథి 9:12లో పేర్కొనబడెను. భరించుట అనే భావమునే బైబిలును తర్జుమా చేసిన భక్తులు అంగీకరించెను.

**5. అన్ని విషయములను నమ్మును :** (విశ్వాసము) పిస్టినో అనే పదము ఏ గ్రీకు పదము నుండి వచ్చెనో అదే మూలము నుండి పిస్టినో అనే పదము కూడా వచ్చినది. 1కొరింథి 13కు సంబంధించి అన్ని విషయాలను నమ్ముట అనగా ఇతరుల అభిప్రాయమునకు విలువ నిచ్చుట లేక సంశయ లాభము ఇతరులకే ఇచ్చు అనే సుగుణము సూచించుచున్నది.

**6. అన్నిటిని నిరీక్షించును:** (ఎపిలిజో) నూతన నిబంధనలో ఎపిలిజో అనే క్రియా

పదము ఎల్లపుడు నమ్మకమును లేక ఏదో ఒకటి మంచి జరుగునని నమ్మకముగా ఎదురుచూచుట అనే భావము అందులో ఇమిడియున్నది.

**7. అన్ని విషయాలను సహించును :** (హిపొమినో) ఆవిధముగా స్టిగోకు (నాల్గవ అంశమునకు) 7వ అంశమైన "హిపోమినో"కి మధ్య తేడా అంతగా లేదు. ఈ రెండు క్రియాపదములు 1కొరింథి 13:7లో ఉపయోగించబడెను. ఈ రెండు పదములు సమానార్ధము కలిగియున్నవి. కష్ట సమయములో సహించుట అని దీని అర్ధము. ఒకే భావమును తిరిగి చెప్పుట ద్వారా నిరీక్షించుట అనే గుణములు ప్రేమలో కనిపించును. ప్రేమ సహనమును చూపించు.

**1కొరింథి 13:4-7ను గలతీ 5:22, 23తో పోల్చుడి. వీటిలో సమానముగా ఉన్న విషయాలేమిటి? మన జీవితములలో ఇట్టి ప్రేమ ఏవిధంగా బయలుపర్చగలము?**

## మంగళవారం ఆగష్టు 11

## ప్రేమ ఏమి చేయదు

**మరొకసారి 1కొరింథి 13:4-7 చదువుడి. ప్రేమ చూపించే అనుకూల లక్షణములనే కాకుండా పౌలు ఎందు నిమిత్తమై ప్రేమ ఏమి చేయుదో అనే వ్యతిరేక లక్షణాలను గూర్చి చర్చించెను.**

ప్రేమ ఏమి చేస్తుందో అనే ఏడు విషయాలను గూర్చి నిన్నటి దినము యొక్క పాఠములో మన ధ్యానమును కేంద్రీకరించాము. ఈ దినమున ప్రేమ ఏమి చేయదో అనే 8 అంశాలను గురించి చదువు కొనబోవుచున్నాము.

**1. ప్రేమ అసూయపడదు (జిలూ) :** అనగా ప్రేమ అసూయపడదు అనే విషయానే మనము వాస్తవికముగా "శ్రేష్టమైన వాటిని ఆసక్తితో అపేక్షించుడి" (1కొరింథి 12:31) అని నిశ్చయాత్మకంగా చూడవలెను. ఆత్మ సంబంధమైన పరములను అపేక్షించుడి. (1కొరింథి 14:1) ప్రవచించుట ఆసక్తితో అపేక్షించుడి (1కొరింథి 14:39) అపొ.కా. 7:9లో వలె ఇది వ్యతిరేక భావముతో ఇవ్వబడెను. ఆత్మ సంబంధమైన వరములను అపేక్షించుట సరియైనదే గాని వరములు కలిగిన మనుష్యులను చూచి అసూయపడకూడదు. అసూయ పడుట వలన క్రైస్తవ సంఘములో విభజన ఏర్పడును (1కొరింథి 3:3).

**2. ప్రేమ దంబముగా ప్రవర్తించదు (పెర్ పెర్ యు మై)** అనే క్రియాపాదము అహంకారము మరియు ఇతరులచేత పొగిడించుకోవాలనే కోరిక కలిగియుండుట అనే లక్షణములను సూచించుచున్నవి. అయితే ప్రేమ ఎన్నడు స్వార్ధమును ప్రోత్సహించదు. తరువాత చదివే విషయాల ద్వారా ఈ లక్షణములను గురించి ఇంకా వివరంగా తెలుసుకుంటాము.

**3. ప్రేమ ఉప్పొంగిపోదు (ఫిసి)** క్రియాపదము 1కొరింథి 81లో కనిపిస్తుంది. ఒక ప్రాముఖ్యమైన విషయాన్ని వివరించేటపుడు పౌలు ఈ క్రియాపదమును ఉపయోగించెను. మనమందరము జ్ఞానము గలవారమని ఎరుగుదుము. జ్ఞానము ఉప్పొంగజేయును గాని ప్రేమ క్షేమాభివృద్ధి కలుగజేయును (1కొరింథి 8:1) ఈ వాక్యము ఎవరైనా తనను తాను హెచ్చించుకొని ఉప్పొంగిపోయే వ్యక్తిని సూచించుచున్నది.

**4. ప్రేమ అసభ్యంగా ప్రవర్తించదు (అస్కిమోనియో)** : క్రియా పదముకు విశాలమైన అర్థమును కలిగియుండవచ్చును. దీని ప్రకారము సామాజిక ప్రమాణములను గాని సత్ సంబంధమైన ప్రమాణములను గాని పాటించకుండా అగౌరవముగా ప్రవర్తించుటను గూర్చి తెలియజేయుచున్నది. ఇక్కడ పౌలు కొరింథులో బలవంతులైన వర్గము బలహీనవర్గముపై దాడి చేయాలనే ప్రవర్తన చూపించే వారిని గూర్చి మాట్లాడుచున్నాడు (1కొరింథి 4:10; 1కొరింథి 8).

**5. ప్రేమ తన కొరకే చూచుకొనదు (జటియారైట్స్) :** ఇది పౌలు 1కొరింథి 10:24లో చూపించిన విషయాన్ని సూచించుచున్నది. ఎవడును తన కొరకే కాదు ఎదుటి వారి కొరకు మేలు చేయచూచుకొనవలెను. ప్రేమ తన హక్కులను విడనాడుటకు వెనుకాడదు (5వ పాఠమును చూడుడి) అందరు లాభపడే విధముగాఅందరును ఇతరులు లాభము పొందవలెనని కోరుకొనేవారే.

**6. ప్రేమ త్వరగా కోపపడదు (పారొక్సినో)** అంతరంగికముగా ఆవేశము పొందుట వలన ఇతరులను సులభంగా కోపముగా ప్రవర్తించే విధముగా పురిగొల్పునని దీని అర్థము. అయితే ప్రేమ ఆవిధముగా త్వరగా కోపపడే పరిస్థితి దానికి లేదు.

**7. ప్రేమ ఇతరులు చేసిన తప్పులను జ్ఞాపకముంచుకొనదు (లాగిజోమై)** ఇక్కడ వాడబడిన పదము లెక్కలు చూచే గుణము కలిగినది. ఇతరులు చేసిన తప్పులు లెక్కలోనికి తీసుకొనదు. ఇంకొక మాటలో ప్రేమంటే క్షమించుట అని అర్థము.

**8. ప్రేమ పొరపాటు చేయుట యందు ఆనందించదు (ఖైరో)** ఇతరుల తప్పులగూర్చి ఆనందించదు. వారు పొరపాట్లు చేయకుండా సహాయపడుటకు ప్రయత్నించును.

బుధవారం ఆగష్టు 12

## యేసు యొక్క చిత్రం

మనము 1కొరింథి 13:4-7 చదివినపుడు ఏదో ఒక విధముగా ఆ వాక్యములోని ప్రేమను గూర్చి పేర్కొనిన విషయాలు ఎంతవరకు మన జీవితములో ఉన్నవి అని ఒకసారి స్వీయ పరీక్ష చేసుకొనిన యెడల అది చాలా తక్కువగా ఉన్నట్లు గ్రహించగలము. అయితే పౌలు 1కొరింథి 13ను వ్రాసేటపుడు యేసును తన మనస్సులో పెట్టుకొని వ్రాసి యుంటాడు. ప్రేమకు సంబంధించిన ఆ లక్షణములన్నింటిని కేవలం క్రీస్తు ఒకడు మాత్రమే తన జీవితం ద్వారా పరిపూర్ణముగా బయలుపర్చగలడు. ఆవిధముగా ప్రేమను గూర్చి పౌలు వర్ణించడమటే ఆయన అంతిమముగా యేసు యొక్క జీవితమును చిత్రీకరిస్తున్నాడు.

**యోహాను 13:1, 34; యోహాను 15:9,12; 1తిమోతి 1:14; 2తిమోతి 1:7,13; 1యోహాను 3:16 మరియు 1యోహాను 4:7-12, 19-21 చదువుడి. ఈ వాక్యాల నుండి ప్రేమను గూర్చి ఏమి నేర్చుకొనగలము?**

దేవుడు ప్రేమా స్వరూపి (1యోహాను 4:8) దేవుడు మనలను ఎంతగానో ప్రేమిస్తున్నాడు గనుక ఆయన ఏకైక కుమారుని మన కొరకు అనుగ్రహించెను. (యోహాను 3:16) ఈ ప్రేమను పరిపూర్ణముగా వ్యక్తపరచినవాడు యేసు (హెబ్రీ 1:3). ప్రేమ తనను తాను ఏవిధముగా స్పష్టపరచుకుంటుందో తెలుసుకొనగోరిన యెడల మనము స్పష్టముగా యేసును చూడాలి. నూతన నిబంధనలో వ్యక్తపర్చబడిన యేసు చిత్రమును ఆసక్తితో సన్నిహితముగా చూచిన

యెడల 1కొరింథి 13లో ప్రేమ లక్షణములను గూర్చి ఇవ్వబడిన వివరణ అంతయు యేసులో చూడగలము.

**యేసు దీర్ఘశాంతము గలవాడు :** "అయినను నిత్య జీవము నిమిత్తము తనను విశ్వసింపబోవు వారికి నేను మాదిరిగా ఉండులాగున యేసు క్రీస్తు తన పూర్ణమైన దీర్ఘశాంతమును ఆ ప్రధాన పాపినైన నాయందు కనపరచునట్లు నేను కనికరింపబడితిని" (1తిమోతి 1:16).

**యేసు దయాళుడు :** "యేసు దయాళుడని బైబిలు చెప్పుచున్నది (1పేతురు 2:3) ఈ వాక్యములో ప్రభువు అనే మాట యేసును సూచిస్తుంది. దయాళుడు అనే మాట "క్రిస్టోస్" అనే గ్రీకు పదము నుండి వచ్చినది అనగా క్రియా పదమైన "క్రిస్టియోమై" (దయను చూపించుట) అనే పదము నుండి వచ్చినది (1కొరింథి 13:4లో చెప్పబడెను.

సత్యమునందు యేసు సంతోషించెను. ఆయన తండ్రి చిత్తమును గైకొనెను. దేవుని ప్రేమను ఆయన పొందుకొనెను (యోహాను 15:9–11; యోహాను 17:12–14).

దేవుడు సత్యవంతుడు మరియు ఆయన తన ప్రజలకు ఏమి చేయగలడో సర్వలోకమునకు ఒక సాక్ష్యముగా ఏవిధముగా చాటి చెప్పవలెనో అనే విషయమునకు ఇక్కడ మనకు ఒక ఉదాహరణను చూస్తున్నాము.

**యేసు ఓర్చుకొనెను మరియు ఓపికతో సహించెను** హెబ్రి 12:2,3 ఈవిధముగా చెప్పుచున్నది. యేసు సిలువను ఓపికతో సహించెను. పాపుల నుండి ఆయనకు వ్యతిరేకముగా వచ్చిన విరోధమును ఓపికతో ఎదుర్కొనెను. యేసు చూపించినంత విధేయత మరెవ్వరు చూపించలేదు. (ఫిలిప్పీ 2:8). "యేసు తన యెదుట ఉంచబడిన ఆనందము కొరకై అవమానమును సహించెను.

**యేసు అన్ని విషయాలను నమ్మెను:** పౌలు పొందిన మారుమనస్సును గూర్చి అనుమానము కలిగిన వాడై అననీయ ప్రశ్నించెను. (అపొ.కా. 9:13,14) అందుకు యేసు ఈలాగు జవాబిచ్చెను. అతడు పౌలు ఏర్పరచుకొనిన సాధనమై యున్నాడని చెప్పెను (అపొ.కా. 9:15) యేసు మనుష్యులను వారే స్థితిలో ఉన్నారో చూడలేదు గాని ఆయన శక్తి ద్వారా ఏ విధంగా మార్పు చెందబోవుచున్నారో వారిని ఆవిధంగా చూచెను.

**యదార్థమైన ప్రేమ ఏవిధముగా ఉన్నదని ఏ ఇతర మార్గాలను యేసు బయలుపర్చెను?**

## గురువారం ఆగష్టు 13

## విశ్వాసము, నిరీక్షణ మరియు ప్రేమ

ప్రేమ అనగా ఓర్పు, దయ, సంతోషము, హుషారైన, నమ్మెడి, నిరీక్షణగల మరియు సహనము గలదై యుంటుంది. ఈ గుణములన్నియు యేసు కలిగియుండెను. యేసు నుండి ఈ లక్షణములు చూచినప్పుడు అటు తరువాత మనము చేయవలసిందేమిటంటే ఆయనను అనుకరించాలి. కొరింథీయులు ఆవిధముగా చేయాలని పౌలు యొక్క కోరికయైయుండెను. అయితే వ్యతిరేక భావముగా వ్యక్తపరచిన లక్షణములలో 'లేదు' అనే పదమును ప్రేమ యొక్క ఎనిమిది లక్షణాల నుండి తీసివేసిన యెడల అప్పుడు కొరింథీయులు క్రైస్తవ సంఘములో మంచి నడవడి కలిగిన సంఘముగా మనకు కనిపించును. అనగా అసూయపడుట, ఆడంబరముగా పలుకుట, కోపము, దురుసుతనము, స్వప్రయోజనమును ఆశించుట, త్వరగా కోపపడుట, ఇతరులు చేసే వాటియందు పొరపాట్లను వెదికే వారుంటారు.

ఇక్కడ వాడబడిన క్రియా పదములన్నింటిని కొరింథులో ఉన్న క్రైస్తవ సంఘ పరిస్థితులకు సరిపడే విధముగా పౌలు మార్చివేసెను. వెల్లిన్‌డి వెర్బ్రజ్జి, 1కొరింథీయులను గూర్చి ఎప్పపొజిటల్ బైబిలు కామెంటరీ రోమీయులకు, గలతీయులకు, రివైజ్డు, (సంపుటి గ్రాండ్ రాపిడ్సు, ఎమ్ఐ, జోండర్ వేన్ 2008). పుట 372.

కొరింథీయులు ఎన్నో విషయాలను నేర్చుకొన వలసియుండెను. అదే విధముగా మనము కూడా ఎన్నో విషయాలను నేర్చుకొనాలి. ప్రేమ ఏమి చేస్తుందో వివరించిన తరువాత ఏమి చేయదో అనే విషయాన్ని కూడా పౌలు పేర్కొనెను. ప్రేమ యొక్క శాశ్వత లక్షణములను దాని స్వభావమును గూర్చి తెలుపుతూ యదార్థమైన ప్రేమను ఆచరణములో పెట్టుటకు ప్రోత్సహించెను. ఒక దినము వచ్చే సరికి ప్రవచించుట ఇక ఉండదు. అందరము ఒకే భాషను మాట్లాడనైయున్నాము. తప్పులతో నిండియున్న మానవ జ్ఞానము స్థానములో దేవుని యొక్క నూతన జ్ఞానము లభించబోవుచున్నది (1కొరింథి 13:12). ఆత్మ సంబంధమైన వరములు, వాటి లక్ష్యము నెరవేరిన తరువాత ఇక ఉండవు. అవి ఎందుకు అనుగ్రహింపబడెనో ఆ లక్ష్యము నెరవేరిన తరువాత వాటి ఉపయోగముండదు (1కొరింథి 13:10) అయితే ప్రేమ మాత్రము శాశ్వతకాలము నిలిచియుండును (1కొరింథి 13:8).

అదే విధముగా క్రీస్తు తిరిగి వచ్చిన తరువాత విశ్వాసము యొక్క స్థానములో యదార్థమైన స్థితి చోటు చేసుకొనును (2కొరింథి 5:7) మనము దేని కొరకైతే ఎంతో కాలము నుండి నిరీక్షించుచున్నామో అది వాస్తవ రూపము దాల్చనైయున్నది. అనగా నిరీక్షించిన దానిని కనులార చూడబోవుచున్నాము. ఒక దినమున అప్పుడు ఇక నిరీక్షణకు చోటు లేదు (రోమా 8:24) ఇక అన్నిటికి మించిన త్రియేక దేవునికి ఒక గురుతుగా ఉన్న ప్రేమ నిలిచియుండును. అయితే వేరే భావములో విశ్వాసము నిరీక్షణ ఈ రెండు కూడా శాశ్వతముగా ఉంటాయి. రక్షణానుభవముగా విశ్వాసము (రోమా 4:3). నిరీక్షణ నూతన జ్ఞానము కొరకు నూతన భూమిలో కోరికగా విమోచింపబడిన వారిలో శాశ్వత కాలము నిలిచి యుండును. అయితే ప్రేమ, దేవుని ప్రేమ శాశ్వత కాలము నిలిచియుండును.

అతి త్వరలో మన ప్రభువును ముఖాముఖిగా చూడబోవుచున్నాము (1కొరింథి 13:12) ఆ రోజు వచ్చే వరకు ఈ మూడు సుగుణాలను మన జీవితాలలో అలవర్చుకొని జీవించాలి. ఈ మూడు విషయాలు అనగా విశ్వాసము, నిరీక్షణ, ప్రేమ ఆత్మ ద్వారా క్రైస్తవ జీవితములో అవి నెరవేరు వరకు ఉండాలి. అందుచేతనే ఈ మూడు క్రైస్తవుల మధ్య వినిపించబడుచున్నవి. (రోమా 5:1-5; గలతి 5:5,6; ఎఫెసి 1:15,18; 4:1-5) ప్రేమ ఈ మూడింటిలో గొప్పది (1యోహాను 4:8).

**దేవుడు ప్రేమై యుండెను. దాన్ని ఏవిధంగా అర్థం చేసుకోవాలి? కొంత భాగాన్నే అర్థము చేసుకోగలిగినా దానిలో మనకున్న శుభవార్త ఏమిటి?**

**శుక్రవారం** **ఆగష్టు 14**

## అదనపు అధ్యయనం

ఎలెన్ జి వైట్, ఎడ్వంట్ రివ్యూ మరియు సబ్బాతు హెరాల్డు, ఆగష్టు 28 1888లో నుండి "ప్రేమ యొక్క అవసరము" పుటలు 545,546 చదువుడి.

మనము చేసే వృత్తి ఎంత ఉన్నతమైనదైనప్పటికి దేవుని ప్రేమతో అతడు లేక ఆమె హృదయము నిండియుండని యెడల తోటి మానవుల యెడల కూడా ప్రేమ లేని యెడల అట్టి వారు యదార్ధమైన క్రీస్తు శిష్యులు కానేరరు. అట్టి వారు అద్భుత కార్యాలు చేయగలిగియు గొప్ప అధికారము, గొప్ప విశ్వాసము కలిగియున్నను ప్రేమ లేని యెడల విశ్వాసము వ్యర్ధమే. చాలా దాతృత్వము కలిగియుండియు యదార్ధమైన ప్రేమతో పేదల అవసరాలు తీర్చలేకపోతే దేవునికి అనుకూలమైన పరిచర్య కాదది. అతనికున్న ఉత్సాహముతో హతసాక్షిగా మరణించినను ప్రేమతో తన కార్యకలాపాలను చేయని యెడల అతడు లేక ఆమె మోసపూరితమైన అత్యాశగల వేషధారణ కలిగిన వ్యక్తులుగా పరిగణింపబడుదురు" –ఎలెన్ జి వైట్, అపొ.కార్యాలు పుటలు 318,319.

"మన మధ్య చాలా ఉద్రేకముగా ప్రసంగించే వారుండవచ్చును. అయితే నశించుచున్న ఆత్మల కొరకు ప్రేమ లేని యెడల అటువంటి వారికి దేవుని సింహాసనము నుండి వచ్చే ప్రేమ అవసరమైయుంది. యదార్ధమైన క్రైస్తవ్యము సభ్యుని దేహమంతటి నుండి ప్రేమను వ్యాపింపజేయును. అట్టి ప్రేమ పంచి పెట్టేవారి ప్రతి అవయవము ముట్టును. మెదడు, హృదయము, సహాయము చేసే హస్తములు పాదాలు, అన్ని అవయవములు కలిపి దేవుని కొరకు నిలువబడే విధముగా పనిచేస్తారు. అట్టి వారి మార్గములు వంకరగా ఉండవు. నశించుచున్న ఆత్మల రక్షణార్ధమై క్రీస్తు యొక్క ప్రేమ వారిని ముందుకు నడిపిస్తుంది. క్రైస్తవ్యమంతయు అటువంటి పరిచర్య కలిగియుండును" – ఎలెన్ జివైట్, "ఆయనను పై కెత్తి చూపించుము" –పుట 134. క్రీస్తు యొక్క హృదయములో నుండి ప్రవహించే ప్రేమయే స్వస్థపరచును. ఎవరి జీవితములో నుండి ఆ ప్రేమ ప్రవహించునో చివరికి అదొక చెట్టు సారమువలె ప్రవహించినను లేక శరీరములో రక్తమువలె ప్రవహించినను గాయపడిన హృదయమును బాగు చేయును లేక అతని పూర్వస్థితికి చేర్చును" –ఎలెన్ జి వైట్, విద్య పుట 114.

## చర్చించుకొనుటకు ప్రశ్నలు

1. పౌలు పేర్కొనిన అనుకూలమైన ప్రేమ లక్షణాల జాబితా చాలా పెద్దగా ఉన్నదా? అది పెద్దదిగా లేనిచో మరికొన్ని ఏ ఇతర విషయాలను జాబితాకు కలిపెదవు?
2. "ప్రేమ కలిగియుండుటకు ప్రయాసపడుము" అనగా పౌలు యొక్క ఉద్దేశము ఏమైయున్నది? (1కొరింథి 14:1; 1కొరింథి 13:4–7లో చెప్పబడిన విషయాలకు ఇదే విధముగా సహాయపడును?
3. నీ జీవితములో ప్రేమ కున్న లక్షణాలలో ఏ లక్షణాన్ని నీవు ఆచరణలో పెట్టవలెను? మీ సంఘములో ఏమేమి అవసరాలున్నవి? భాషలు మాట్లాడుట ప్రవచించుట మరియు జ్ఞానము వంటి వరములతో ప్రేమను పౌలు ఎందుకు పోల్చి చూచెను? (1కొరింథి 13:8).
4. పౌలు కొరింథులో ఉన్న క్రైస్తవ సంఘములో ప్రేమ కొదువుగా ఉన్నందున సంఘసభ్యుల మధ్య ఐక్యత లోపించినది. ఎందువలన లేక ఏవిధముగా ఈ సమస్య మన ప్రాంతీయ క్రైస్తవ సంఘానికి వ్యాపించును?

❋✶❋